॥ "శ్రీమద్భగవద్గీత" – శ్రీ అన్నమాచార్య సంకీర్తన – 07.11.2020 ॥

01. పల్లవి : రారా చిన్నన్నా ... రారోరి చిన్నవాడ ... ।
రార ముద్దులాడ ... రారోరి బాలకృష్ణ ॥ ॥ రారా ॥

02. చరణం : కింద చూపుల గిలిగించి ఆలమంద గొల్లెతల మరిగించి ।
సందడి వలపించి జవరాండ్ల వూర - విందు వైనయట్టి వేడుకకాడ ॥ ॥ రారా ॥

03. చరణం : కొదలుమాటలనె గొణగుచు భూమి సుదతుల శిగ్గులు చూరాడి ।
చిదుగు చేతలనె చెనకుచు ముద్దు పెదవిచవులు చూపిన జాణకాడ ॥ ॥ రారా ॥

04. చరణం : కలికితనముననె కరగించి కాచె చెలుల కాగిటనె చెలగి ।
లలనామణియైన లకిమమ్మ కలసుక శ్రీ వేంకటనాథుడైనవాడ ॥ ॥ రారా ॥

- - -